మొదటి పేజి తరువాయి

## రాహుల్ ఏజ్ పెరుగుతోంది- కానీ ఆ గద్దె దక్కదు‘

ఆకలితో అలమటించేలా చేస్తున్న నెహన్యాహు ప్రభుత్వానికి మోదీ నిస్సిగ్గుగా మద్దతు ఇచ్చారు“ అని కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్ శర్మ ఎక్స్ వేదికగా విమర్శించారు.

బీజేపీ కౌంటర్ ఎటాక్

కాంగ్రెస్ విమర్శలపై బీజేపీ ప్రతిదాడికి దిగింది. దేశానికి, ప్రధాని మోదీకి ఏదైనా మంచి జరిగినప్పుడు కాంగ్రెస్ దానిని ‘చెడు వార్త‘గా భావిస్తుందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. “ఇజ్రాయెల్ పార్లమెంట్ లో ప్రధాని మోదీకి లభించిన గౌరవం దేశానికే గర్వకారణం. అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా మోదీ, మోదీ అని నినదించారు. అది 140 కోట్ల భారతీయుల పట్ల ఇజ్రాయెల్ ప్రజలకు ఉన్న ప్రేమకు నిదర్శనం“ అని ఆయన పేర్కొన్నారు.

“భారత్ -ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి మోదీ చేసిన కృషికి గుర్తింపుగా ఆయనకు స్పీకర్ ఆఫ్ ది కెస్సెట్ మెడల్ లభించింది. కానీ అధికారం (ప్రధాని పీఠం) దక్కలేదనే బాధలో కాంగ్రెస్ ఉంది. రాహుల్ బాబాకు వయస్సు మళ్లుతోంది. కానీ ఆయనకు ప్రధాని పీఠం దక్కదు.“

– సంబిత్ పాత్ర, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి

నెహ్రూపై తీవ్ర ఆరోపణలు ఎప్ స్టీన్ ఫైల్స్ ప్రభావంతో మోదీ రాజీపడ్డారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించడంపై సంబిత్ పాత్ర తీవ్రంగా స్పందించారు. ఆయన జవహర్ లాల్ నెహ్రూపై సంచలన ఆరోపణలు చేశారు. నెహ్రూ హయాంలో భారత్ మ్యాప్ ను శాశ్వతంగా మారుస్తూ చైనా, పాకిస్థాన్ లకు కీలక భూభాగాలను అప్పగించారని ఆరోపించారు. చైనాకు కోపం వస్తుందనే భయంతో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని తిరస్కరించారని అన్నారు. ‘చైనా, పాకిస్థాన్ లు జవహర్ లాల్ నెహ్రూకు ఏమైనా లంచం ఇచ్చాయా భద్రతా మండలి సీటును ఆయన ఎందుకు దులుకున్నారు? అనేది కాంగ్రెస్ చెప్పాలి. నెహ్రూను ‘చాచా కాంప్రమైజ్డ్‘ అని పిలవాలి‘ అని సంబిత్ పాత్ర వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో 45 మంది ఐఏఎస్ ల బదిలీ

ఆయన జీఏడీ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరిస్తూనే, బీసీ సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలను కూడా చూసుకోనున్నారు. సీనియర్ అధికారుల బాధ్యతల్లోనూ ప్రభుత్వం పలు మార్పులు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్ కుమార్‌ను, రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించింది. ఆర్థిక మరియు ప్రణాళికా విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బాధ్యతలు చేపట్టనుండగా, దేవాలయాల పర్యవేక్షణ బాధ్యతను ఎం. హనుమంతరావుకు (దేవదాయ శాఖ కమిషనర్) అప్పగించారు. ప్రజల సమస్యల పరిష్కార వేదిక ‘ప్రజావాణి‘ రాష్ట్ర నోడల్ అధికారిగా డి. దివ్యను నియమించడం గమనార్హం. కేవలం సచివాలయ స్థాయిలోనే కాకుండా జిల్లాల పాలనలోనూ ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. పలు జిల్లాల కలెక్టర్లను మారుస్తూ తీసుకున్న నిర్ణయంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కొత్త కలెక్టర్‌గా అనురాగ్ జయంతి నియమితులయ్యారు. ఈ భారీ బదిలీల ద్వారా పాలనలో కొత్త ఉత్తేజం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

## శిక్షణ పూర్తి చేసుకున్న గ్రూప్-1, 2 అభ్యర్థుల వెలిడిక్టరీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: నియామకాలకు సంబంధించి సుదీర్ఘ కాలంగా సాగుతున్న కేసులో తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఎంపికైన అభ్యర్థుల భవితవ్యంపై అనిశ్చితి తొలగిపోయిన విషయం తెలిసిందే. గతంలో గ్రూప్ -1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయపోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలి గ్రూప్ -1 అధికారులైన మీరంతా రాష్ట్ర పునర్నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) 2024 ఫిబ్రవరిలో గ్రూప్ -1లో 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ను జారీ చేసింది. 2024 అక్టోబరు 21వ తేదీ నుంచి 27 వరకు ప్రధాన పరీక్షలు(మెయిన్స్) జరిగాయి. మార్చి 30న ప్రధాన పరీక్షల్లో అన్ని పేపర్లకు హాజరైన 21,085 మంది అభ్యర్థుల మార్కులను టీజీపీఎస్సీ ప్రకటించింది. అర్హత పరీక్ష ఇంగ్లీష్ తో పాటు ప్రధాన పరీక్షలైన ఆరు పేపర్ల మార్కులను వెల్లడించింది. గ్రూప్-1, 2 ట్రైనీ అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.

## చిన్నారుల భద్రత కోసం పటిష్ట చర్యలు

## డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా


### లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా చర్యలు..

చిన్నారులపై లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ – 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ అఫెండర్స్ షీట్స్ (రూూ) నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో ‘గుడ్ టచ్ – బ్యాడ్ టచ్’లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

## పేదవాళ్ల ఇళ్లను కూలుస్తూ.. వేల కోట్లతో పార్కులా

ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ ప్రభుత్వం బడుగు జీవుల ఉసురు పోసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, మూసీ ప్రక్షాళన పేరుతో వందలాది ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని, మధుపార్క్ వంటి అపార్ట్‌మెంట్లలో నివసించే వారి ఆవేదన ప్రభుత్వానికి వినిపించడం లేదా అని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, పేదలకు కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వకపోగా, ఉన్న నీడను లాక్కోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, విద్యార్థుల డైట్ ఛార్జీలకు నిధులు లేవని చెబుతున్న సర్కారు... వేల కోట్లు వెచ్చించి గాంధీ పార్కు నిర్మించాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. “బడా బాబులు వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చూస్తూ ఊరుకుంటున్న పాలకులు, సామాన్యుడిపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వద్ద 120 ఎకరాల భూమి అన్యాక్రాంతమైనా పట్టించుకునే నాథుడే లేడు“ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ గాంధీ పార్కు కట్టాలనుకుంటే, కేంద్ర రక్షణ శాఖ ఇచ్చిన భూముల్లో నిర్మించుకోవాలి కానీ, పేదల ఇళ్లను పడగొట్టి కాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఈ పరిణామాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించాలని, ఇక్కడి ‘దుర్మార్గాలను‘ తక్షణమే అరికట్టాలని ఈటల డిమాండ్ చేశారు. పేదల పొట్టకొట్టి చేస్తున్న ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## గోదావరి పుష్కరాలపై ఏపీ క్యాబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు..



ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐదు అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. గత భేటీలోని అంశాలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చించింది. మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని క్యాబినెట్ సబ్ కమిటీ భావించింది. 8 నుంచి 10 కోట్ల మంది ఈ పుష్కరాలకు వస్తారని క్యాబినెట్ సబ్ కమిటీ అంచనా వేస్తోంది. 2027 జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరిగే గోదావరి పుష్కరాలను 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. 4516 మీటర్ల మేర 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలకు అంచనా వేసింది. గతంలో ఉన్న 234 ఘాట్ల సంఖ్య పెంపునకు చర్యలు చేపట్టింది. పుష్కరాల ప్రధాన రోజుల్లో(తొలి, వీకెండ్, అమావాస్య) దాదాపు కోటి మంది వస్తారని అంచనా వేసింది. పవిత్ర స్నానానికి 2.25 కోట్ల మంది వస్తారని అంచనా వేసింది. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ ప్రక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ధరలకే టెంట్ సిటీలు, హోమ్ స్టేలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌తో క్యాబినెట్ సభ కమిటీ చర్చించింది. ఈస్ట్ గోదావరిలో 102 ఘాట్లు, వెస్ట్ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు.. మొత్తంగా 369 ఘాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీలో మొదటి గోదావరి పుష్కర ఘాట్ పోలవరం జిల్లాలో గుండాల, చివరి ఘాట్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలో గోవలంక ఘాట్, వెస్ట్ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని కమిటీ వెల్లడించింది. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుంది. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.

# కూలిన గూడులు పగిలిన గుండెలు..?

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేస్తూ ప్రజలను మెప్పించి కూల్చివేతలు చేపట్టాలి గాని నాలుగు జిల్లాల పోలీసులను మోహరింపజేసి ఒక్కసారిగా వెయ్యి ఇళ్లను కూల్చివేతకు పాల్పడడం కాంగ్రెస్ ప్రభుత్వ అణిచివేత పరాకాష్టకు చేరిపోయిందన్నారు. పేద ప్రజలను కన్నీరు పెట్టించడమే ప్రజా పాలనగా మారిపోయిందని ప్రజల బాధలు తెలియజేస్తున్నాయన్నారు. అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నామని బాధిత ప్రజలు తెలియజేస్తూ వాటిని చెప్పా పెట్టకుండా ఒక్కసారిగా ప్రభుత్వం కూల్చివేస్తుండడం కనీసం ఇండ్లలోని వస్తువులను తీసుకునే అవకాశం కల్పించకుండా పూర్తిగా కూల్చివేతకు తెగబడుతుండడం ప్రభుత్వం మొండి వైఖరిని తెలియజేస్తుందన్నారు. ప్రజలు ఎటుపోవాలో ఏం చేయాలో ఎటు తోచక చావే శరణ్యంలాగా భావిస్తూ.

### రోడ్డున “పడ్డ” పేదలు

రోదన చెందుతున్నారన్నారు. దేనికోసం కూల్చివేతలు చేపడుతున్నారు ప్రభుత్వం స్పష్టంగా తెలియజేయలేకపోవడం భరించరాని అంశంగా భావిస్తున్నామన్నారు. పేదలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ధనికులను అభివృద్ధి పరుస్తూ కాంట్రాక్టర్ల కోసమే పేదల ఇళ్లను కూల్చివేస్తుందని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉంటున్నప్పుడు పేదల ఇండ్లను కూలుస్తుండడం వాటిని రక్షించడానికి సహాయకరంగా వస్తున్న జర్నలిస్టులను అక్రమ అరెస్టులు చేయడం ఉద్యమకారులను మాట్లాడనివ్వకుండా చేయడం ప్రజలను వేధించడం స్థానికులను భయభ్రాంతులకు గురి చేయడం ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం వీటన్నిటిని చూస్తుంటే 1000 ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వం తన పంతం నెరవేర్చుకోవాలని ఉబలాటం ఉబికిపోతున్నట్టుగా కనిపిస్తుందన్నారు.

### పేదల ఇళ్లపై కాంగ్రెస్ జెసిబి..

రాత్రికి రాత్రి ఇండ్లను కూల్చివేయాలనే ఆలోచన అధికారులుగా మంత్రులుగా ప్రభుత్వ పెద్దలకు ఆలోచన ఎందుకు కలగలేదో తెలియదు గాని ముచ్చటగా ముగ్గురు మంత్రులు పాలిస్తున్న ఖమ్మంలో పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వం తన బలాన్ని ప్రయోగిస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. కనీసం మహిళలను స్త్రీలను చూస్తూ కూడా వాళ్ళ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం కనికరించలేకపోవడం ఎంతో వేదనతో కూడిన విషయమన్నారు. అప్పులు చేసి ఇల్లు నిర్మించుకుంటే ఉన్నపాటుగా కూల్చివేస్తే ఎక్కడికి పోవాలంటూ ప్రజలు బోధిస్తున్నారన్నారు.. ప్రజల బాధలు ప్రభుత్వానికి అర్థం కాకుండా పోతుండగా పైగా ప్రజా అణిచివేతలో ఎక్కడ తగ్గకుండా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజల సమక్షంలో చేస్తుండడం మరొక దుర్మార్గం లాగా భావించాల్సి ఉంటుందన్నారు. పేదలను ఆదుకుంటున్నామని పదేపదే చెబుతున్న ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం పేద ప్రజలను శాసించడమే అన్నారు. ధనికులకు పట్టించుకోకుండా కనీసం అటువైపు కన్నెత్తి చూడని ప్రభుత్వం పేదల నిర్మించుకున్న పట్టడంత భూమిలోని ఇళ్లను పీకటి వేళ్లతో కూల్చివేయడం ఎంతో బాధాకరమన్నారు.ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలే పేదల జీవితాలను నాశనం చేసుకుంటూ పోతే ప్రజా పాలనకు ప్రభుత్వ విలువలను రాష్ట్ర ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. పోలీస్ అధికారుల కాస్తయినా సమయమనం పాటిస్తూ పేద ప్రజల ఇళ్లను కూల్చివేయకుండా ప్రభుత్వాలను మెప్పించడంటూ సూచించారు. ప్రజలను రక్షించాల్సిన అధికారులు ప్రజల అణిచివేతను ప్రజల ఇండ్ల కూల్చివేతను దగ్గరుండి చేయిస్తూ పేద ప్రజల బాధను చూస్తూ కూడా సహాయ పడలేని స్థితిలో పోలీసు యంత్రాంగం ఉండడం ఎంతటి దుర్మార్గమో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పేదోడు ప్రశ్నించిన పేదోడు ఇల్లు నిర్మించుకున్న పేదోడు పైకొస్తున్న కనికరం చూపించని కసాయి సమాజంలో పేదల ఇళ్లకు ఇళ్లకు మాత్రం రక్షణ ఎలా లభిస్తుంది. అంటూ గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు గాని ప్రజాప్రతినిధులు గాని మంత్రులు గాని ముఖ్యమంత్రి గాని ఒక్కసారిగా మౌనం వహించడం పేద ప్రజల జీవితాలను నాశనం చేయడమనన్నారు. రాష్ట్రమంతా ఒక్కసారిగా వెలుగుమట్ల వినోబా నగర్ భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేత నైపు చూడండి అంటూ గుర్తు చేశారు. పేదలు ఎవరైనా పేదలే పేదలు ఎక్కడున్నా పేదలే పేద ప్రజలు అంటేనే ప్రభుత్వానికి నచ్చడం లేదంటూ ఖమ్మంలో జరుగుతున్న పేదల ఇళ్ల కూల్చివేత తెలంగాణ సమాజానికి గుర్తు చేస్తుందన్నారు. ప్రజలను రోధించేలా చేసి వేధించేలా చేసి భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అకృత్యాన్ని కనపడని వీటిలో ప్రజాపాలనలో చూపిస్తూ ప్రజల కష్టాలు పరాకాష్టకు చేరిపోయేలా చేస్తున్నదన్న మాట మాత్రం పక్కా నిజమని దానిని అధిగమించడం కోసం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. తక్షణమే ఇల్లు కూల్చివేసిన పేద కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఐదు కోట్ల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

## పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

### ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.

### వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి డయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎప్ స్టీన్ ఫైల్స్ తో అమెరికా ఒత్తిడి- ట్రేడ్ డీల్ వల్ల మన రైతులే బలి

మొదటి పేజి తరువాయి

పునాది వేసే వ్యక్తికి గౌరవం, రక్షణ ఉండాలి. మనం రోజూ ఆహారం తింటాం కానీ అది మన ముందుకు తీసుకొచ్చే రైతును గుర్తు చేసుకోము. ఇక అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఆ పునాది తవ్వినట్టే ఉంది. తక్కువ స్థాయిలో యాంత్రీకరణ కలిగిన చిన్న స్థాయి రైతులు మనవాళ్లు. అమెరికా రైతులకు విస్తారమైన భూములు, అధిక యాంత్రీకరణ ఉంది. ఇలాంటి పరిస్థితిలో అమెరికా కంపెనీలకు భారత మార్కెట్లను తెరవడం నేరపూరిత చర్య అవుతుంది‘ అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

గతంలో ఏ ప్రధాని అలా చేయలేదు : రాహుల్

గతంలో ప్రధానమంత్రులు ఎవరూ కూడా అమెరికా రైతులకు భారత్ లో సోయాబీన్స్, కూరగాయలు, పండ్లు వంటి ఉత్పత్తులను అమ్మడానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది భారత వ్యవసాయ పునాది నాశనం చేస్తుందని ఆరోపించారు. హరిత, శ్వేత విప్లవాలు రైతుల కోసం జరిగాయని తెలిపారు. వ్యవసాయంపై భిన్నాభిప్రాయాల కారణంగా భారత్ -అమెరికా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయిందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అమెరికా



కంపెనీలకు తెరవాలని భారత ప్రభుత్వం మొదట ఒప్పుకోలేదని,చర్చలు కూడా ముందుకు సాగలేదని అన్నారు. ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు ప్రధానిపై ఒత్తిడి తెచ్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

ఫైల్స్, అదానీ ప్రస్తావన వల్లే‘

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని చిక్కుల్లో పడేసిన రెండు అంశాలను లేవనెత్తాలని ప్రయత్నించడం వల్లే రాష్ట్రపతి ప్రసంగం తర్వాత పార్లమెంట్ లో మాట్లాడటానికి తనను అనుమతించలేదని రాహుల్ గాంధీ తెలిపారు. ‘3.5 మిలియన్ ఎప్ స్టీన్ ఫైల్స్ ఇంకా బయటకు ఇంకా రాలేదు. అవి అమెరికా ప్రభుత్వ వద్ద రహస్యంగా ఉన్నాయని, అందులో భారత ప్రధానిపై సమాచారం ఉందని ఆరోపణలు ఉన్నాయి. రెండో అంశం అమెరికాలో అదానీ కేసు. అమెరికాలో అదానీ గ్రూప్‌పై కేసు నమోదైందని, అది ప్రధానితో సంబంధముంది. అదానీ సాధారణ కంపెనీ కాదు. ఇది బీజేపీ, ప్రధానమంత్రి ఆర్థిక మౌలిక సదుపాయాలు. అందుకే బీజేపీ ఆర్థిక వ్యవస్థను రక్షించుకునేందుకు ప్రధానమంత్రి భారత రైతులను బలి చేస్తున్నారు. భారత్, కేరళ రైతులను బలి ఇవ్వడాన్ని కాంగ్రెస్ అనుమతించదు‘అని రాహుల్ గాంధీ అన్నారు.

కేరళపై ప్రత్యేక దృష్టి

కేరళలో ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా మేనిఫెస్టో సిద్ధం చేస్తున్నామని రాహుల్ తెలిపారు. భవిష్యత్తులో ఏర్పడే యూడీఎఫ్ ప్రభుత్వం రైతులు, కార్మికులే తమ పునాదిగా గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు సేవాదాతగా ఉండాలని అన్నారు. కనీస మద్దతు ధరలు, కోల్డ్ చెయిన్, నిల్వ సదుపాయాలు కల్పించాలని చెప్పారు. కష్టకాలంలో రక్షణ అవసరమని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో మనుషులువన్యప్రాణుల ఘర్షణ సమస్యను ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు. దాన్ని సంక్లిష్ట సమస్యగా పేర్కొంటూ, పరిష్కారం సాధ్యమేనని చెప్పారు.

## దక్షిణాదిపై జనసేన గురి: ‘మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్‘

## లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి

మొదటి పేజి తరువాయి



సంస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష్యంగా, ‘మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్‘ అనే శక్తిమంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు నేడు జనసేన శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పిఠాపురం నియోజకవర్గానికే పరిమితమైన ఈ కార్యక్రమం, నేటి నుంచి విస్తృత రూపం దాల్చనుంది. కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలోనూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈసారి క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ. 500 నుండి రూ. 400కు తగ్గించి సామాన్యులకు మరింత చేరువయ్యే ప్రయత్నాన్ని జనసేన చేస్తోంది. కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది. పార్టీ నిర్మాణంలో క్రమశిక్షణను పెంచేందుకు సభ్యత్వాన్ని ఈసారి మూడు విభిన్న వర్గాలుగా విభజించారు. ఉద్యమి, సాధక్, ప్రదాత అనే పేర్లతో కార్యకర్తల పనితీరు, నిబద్ధత ఆధారంగా ఈ వర్గీకరణ సాగనుంది. ఇప్పటికే గత రెండు విడతల్లో విజయవంతంగా 13 లక్షల మందికి పైగా సభ్యులను నమోదు చేసుకున్న జనసేన, ఈ మూడో విడత ద్వారా రికార్డు స్థాయి సంఖ్యను చేరుకోవాలని భావిస్తోంది. సిద్ధాంతాల ప్రచారం, గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే ధ్యేయంగా సాగుతున్న ఈ సభ్యత్వ డ్రైవ్‌ను పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# గ్లోబల్ వాచ్ : ఇరాన్ యుద్ధం.. ఎవరికి లాభం!

ఇరాన్‌పై యుద్ధ ఘంటికలు మోగనున్నాయి. గురువారం (ఫిబ్రవరి 26న) జెనీవాలో జరిగే మూడో రౌండ్ బహుశా చివరి దశ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులకు తెగబడే అవకాశం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇరాన్‌లో ప్రజల ఆకాంక్షలకు అక్కడి ప్రభుత్వం అనుగుణంగా పనిచేయడం లేదని నియంతృత్వం పెరిగిందని.. అందుకే రంగంలోకి దిగామని అమెరికా చెప్తున్నది. రష్యా, చైనాలు మాత్రం ఇరాన్ అంతర్గత విషయంలో జోక్యం చేసుకోవడం సరైంది కాదని.. అమెరికా తీరును అడ్డుకుంటామని ప్రకటించాయి. ఇరాన్ మాత్రం హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని హెచ్చరించింది. ఒకవేళ యుద్ధం వస్తే, ప్రపంచ చమురు సరఫరాను అడ్డుకోవడం ద్వారా అమెరికాను వెనక్కి నెట్టవచ్చని ఆ దేశ సైన్యం ప్లాన్. ఇలా ఎవరి వ్యూహాల్లో వారు ఉన్నారు. మరి తెర వెనుక జరిగే అసలు నిజాలు ఏంటి?

స్వప్రయోజనాలే కారణం..

‘డబ్బులు ఎవరికీ ఊరికే రావు’ అన్న కొటేషన్ తెలుగు రాష్ట్రాల్లో ఎంత పాపులరో అందరికీ తెలుసు. ఇదే విషయం ఇరాన్ విషయంలోనూ జరుగుతున్నది. అమెరికాకు డబ్బులు రావాలి. ఆ దేశంలో ఐటీ సేవలు మినహా మరే వస్తువు ఉత్పత్తి కాదు.. వెనిజులాలోని చమురు మాత్రం అమెరికాలో కాసులు కురిపించేందుకు సిద్ధంగా ఉన్నది. కానీ మార్కెట్ అంతా అరబ్ దేశాలవైపే సుముఖంగా ఉన్నది. మరి ప్రపంచదేశాలకు వెనిజులా చమురు అంటగట్టాలంటే ఏం చేయాలి? ఇక్కడే అగ్రరాజ్యాల కుటిలనీతి చాపకిందనీరులా వ్యాపిస్తుంది. అరబ్ దేశాలనుంచి వస్తున్న చమురుకు అడ్డుకట్ట వేస్తే.. ప్రస్తుతం 92 డాలర్లు ఉన్న బ్యారెల్ చమురు ధర 200 డాలర్లకు చేరుతుంది. ప్రపంచదేశాలకు చమురు ఊపిరితో సమానం.. చమురు ధరలు పెరిగితే దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలుతాయి. ఇప్పటివరకు అమెరికా చేతిలో చమురు లేదు కాబట్టి రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నా.. ఏమిచేయలేకపోయింది. కానీ చేతిలో వెనిజులా ఉన్నాక మెజారిటీ దేశాలు రష్యాకన్నా వెనిజులా చమురుకే ప్రాధాన్యం ఇస్తాయి. ఈ కోణంనుంచి ఆలోచిస్తే ఇరాన్‌పై యుద్ధం అమెరికాకు బిలియన్ల డాలర్లను కురిపించనున్నది. మరి రష్యా కేవలం స్నేహం కోసమే ఇరాన్‌ను కాపాడాలని అనుకుంటుందా? అంటే లేదనే చెప్పాలి. ఈ యుద్ధాన్ని రష్యా కూడా తన వ్యాపార ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకునేందుకు సిద్ధంగా ఉన్నది. నిజానికి ఇరాన్ నుంచి వచ్చే చమురును 90శాతం చైనా కొనుగోలు చేస్తున్నది. అమెరికా దాడితో ఆ లింక్ కట్ అయితే, రష్యాకు అత్యంత లాభదాయకం. చైనాకు వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో రష్యా ఆయిల్ పైనే ఆధారపడాల్సి వస్తుంది. ఇది రష్యాకు కూడా వ్యూహాత్మక లాభమే. అందుకే ఇరాన్‌పై అమెరికా దాడి చేయడాన్ని పైకి ఖండిస్తున్నా.. లోలోన ఎప్పుడు దాడి జరుగుతుందా? అని వేచి చూస్తున్నది.

అరబ్ దేశాల మాటేమిటి?

బాంబు దాడి జరిగిన మరుక్షణం హర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేస్తుంది. కానీ, అరబ్ దేశాల్లోని చమురు అంతా ఈ మార్గం గుండానే ప్రపంచానికి సరఫరా అవుతుంది. కాబట్టి ఆ దేశాలకు ఇది పెద్ద దెబ్బ. కానీ, సౌదీ అరేబియా, యూఏఈ దేశాలకు మినహాయింపు. ఎందుకంటే ఈ రెండు దేశాలు ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ అభివృద్ధి చేసుకున్నాయి. సౌదీ ఒక్కటే 50 లక్షల బ్యారెల్లను తరలించే అవకాశం ఉండగా.. యూఏఈనుంచి 17లక్షల బ్యారెల్ల చమురును తరలించవచ్చు. అయితే, యూరప్‌కు చమురుతోపాటు సహజవాయువు అవసరం ఎక్కువ. అమెరికాతోపాటు ఇజ్రాయెల్ సహజవాయువు ఆ అవసరాలను తీర్చే స్థితిలో ఉన్నాయి. ఇక్కడో ఆసక్తికరమైన విషయం ఉన్నది. వెనిజులాలో చమురును వెలికితీస్తున్న సంస్థ చెవ్రాన్, అదే సంస్థ ఇజ్రాయెల్‌లోనూ పనిచేస్తున్నది. ఈ సంస్థ ఎంత శక్తిమంతమైనదంటే ఇందులో బోర్డు సభ్యులుగా పనిచేసినవాళ్లు చాలామంది అమెరికా ప్రభుత్వాల్లో కీలకమైన స్థానాల్లో ఉంటారు. ఉదాహరణకు కండోలిజా రైస్ ఆమెకూడా ఈ కంపెనీలో బోర్డు సభ్యురాలిగా పనిచేయడం గమనార్హం.

భారత్ పరిస్థితి ఏంటి?

రష్యానుంచి ఆయిల్ తగ్గించిన నేపథ్యంలో భారత్ అరబ్ దేశాలపైనే ఎక్కువగా ఆధారపడుతున్నది. రోజుకు దాదాపు 30లక్షల బ్యారెల్ల చమురు హర్ముజ్ కెనాల్ నుంచే వస్తున్నది. ఇరాన్‌లో జరుగుతున్న పరిణామాలను ముందుగానే గమనించిన భారత్.. వెనిజులాలోని ఆయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. మొదటి కన్‌సైన్‌మెంట్ బుధవారమే అంటే (ఫిబ్రవరి 25న) 20 లక్షల బ్యారెల్ల ఆయిల్‌తో నిండిన నౌకలు ఇండియాకు రవాణా బయలుదేరాయి.

జెనీవాలో ఈ అంశాలపైనే చర్చ

జెనీవాలో గురువారం (ఫిబ్రవరి 26న) జరుగబోయే అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య ఈ క్రింది అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 60% నుండి ఒక నిర్ణీత స్థాయికి (20% లేదా అంతకంటే తక్కువ) తగ్గించాలి.

# అనంతగిరి పాస్టర్ ఉప్పెల్లి సత్యం బాబు కుటుంబానికి బేతెస్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి

**మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్**

**పరామర్శించిన బిషప్ దుర్గం ప్రభాకర్**

**తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు**





సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 26 వార్త నిర్భయంఫిబ్రవరి గురువారం 26: అనంతగిరి మండల కేంద్రంలో గ్రేస్ గాస్పల్ గ్లోబల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సీనియర్ పాస్టర్ ఉప్పెల్లి సత్యం బాబు (48 ) ఇటీవల కాలంలో ద్వారాకుంట గ్రామ సమీపంలో రోడ్డు యాక్సిడెంట్ లో ప్రమాదవశత్తు మరణించడం బాధాకరం అనీ, సూర్యాపేట జిల్లాలో మంచి సేవకులను కోల్పోవడం బాధాకరం అనీ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. వారికి భార్య ఉప్పెల్లి కాంతమ్మ (42),పెద్ద కుమార్తె జ్యోష్ణ మణి (22),ఉప్పెల్లి అలేఖ్య (18) కుమారుడు ఉప్పెల్లి నవజీవన్ (16) మరియు పాస్టర్ సత్యం బాబు తండ్రి ఉప్పెల్లి యోసేపు తల్లి ఉప్పెల్లి మాణిక్యమ్మ వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి, బేతెస్ధ ఫౌండేషన్ తరుపున మ్యానేజింగ్ డైరెక్టర్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ క్వింటా బియ్యం ఇచ్చి చేయూత అందించారు.అనంతరం పాస్టర్ మాడుగుల సుందర్ రావు మాట్లాడుతూ బేతెస్ధ ఫౌండేషన్ ను అభినందించారు. పాస్టర్ సత్యం బాబు కి అనంతగిరి, కోదాడ, చీమ్మిర్యాల, పాలరాం గ్రామాలలో పరిచర్య చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ ధరవత్ దానియేలు,కోదాడ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఈ. రాజేష్,బ్రదర్ కంచపోగు రామారావు, రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.ఏర్పుల క్రీస్తోఫర్,పాస్టర్ జాన్ మార్క్,పాల్వాయి అజయ్ తదితరులు పాల్గొన్నారు

# నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉంటే ఈ పరిపాలన తుడి మేఘారెడ్డి అర్థం చేసుకోవాలి

**100 మంది రాజకీయ నాయకులు వెంబడి ఉన్న ఈ పరలోక ప్రయాణం గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ ధర్నా ఆపలేరు**




ఏదుల ఫిబ్రవరి 27( వార్త నిర్భయం) వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న పక్క గ్రామాల రైతుల యొక్క ధర్నాకి ఇప్పటి కూడా ఆడపడుచుల అవేదన అర్థం చేసుకోలేక పోయిన ఎమ్మెల్యే ఎలక్షన్ టైం లో వచ్చినప్పుడు ఓటరుని కాళ్ళు మొక్కడం దండాలు పెట్టడం ఇల్లు ఇల్లు తిరిగి అడిగినప్పుడు రైతుల యొక్కఆవేదన గుర్తుకు రాలేదా ఈ భూములు పోతే మళ్ళీ నేను ఓట్లు ఎట్లా అడగాలి అందరి నిర్ణయం తీసుకొని వాళ్లకు న్యాయం చేస్తేనే ఓట్లు అడిగే న్యాయం నాకు ఉంటది అదే మండల ఏదుల గ్రామంలో రైతులు వాళ్ళా పిల్లలు తల్లులు పడే ఆవేదన చూస్తున్న ఆ ఎమ్మెల్యేకు కనికరం లేదా నా ఇంట్లో కుటుంబ సభ్యులు అనుకొని ఇప్పటికైనా ఎమ్మెల్యే 58వ రోజు చేరుకున్న దీక్షను మా బాధలు అర్థం చేసుకుంటారని వనపర్తి ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర తీసుకెళ్లాలని రైతుల యొక్క ఆవేదన మా ప్రాణాలు పోయినా సరే దేనికైనా తెగించి పోరాడుతాం గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ దీక్ష శిబిరం ప్రజలము మనవి చేయునది ఏమనగా .మీరు ప్రతిపాదనలు చేసిన ప్రాజెక్టుల యందు మా గొల్లపల్లి చీరకపల్లి రిజర్వాయర్ ఉన్నందున దీనిని రద్దు చేయాలి,ఈ రిజర్వాయర్ వలన మా రెండు గ్రామాల రైతుల భూములు 13 వందల ఎకరాల భూమి ప్రాజెక్టు యందు మునిగిపోవడం జరుగుతుంది కావున ఏదుల రిజర్వాయర్ చాలా దగ్గరలో ఉన్నది దాని నుండి కాలువల ద్వారా మీరు నీళ్లను తీసుకపోగలరు, మీరు మా యొక్క బాధలను అర్థము చేసుకొని, న్యాయము చేయగలరు .ఆరు గ్రామాల రైతులము58 రోజుల నుండి ధర్నా చేస్తున్న మీరు కనీసం సమాచారం కూడా తెలుసుకోకుండా ఉన్నారంటే మీరు మాపై ప్రేమ చూపుట కనబడుట లేదు,మా రెండు గ్రామాల ప్రజలము అధిక మెజారిటీతో మిమ్ములను గెలిపించి నాము, మరియు సర్పంచులను కూడా గెలిపించినాము కనీసం మాపై దయవుంచి న్యాయం చేయగలరు.ఇలాగే రోజులు గడిచే కొద్ది అఖిలపక్ష కమిటీ యందు అన్ని రాజకీయ పార్టీల వారు మరియు కుల సంఘాల వారు ఉన్నారుసభ్యులకు మీపై అభిమానము కోల్పోతాము. మేము ధర్నా చేస్తున్నది ఎమ్మెల్యే విమర్శించుటకు కాదు మాకు ప్రాజెక్టు వద్దని మనవి చేస్తున్నాం. మీరు విమర్శలకు గురి కావద్దని మేము మనసారా కోరుతున్నాము.

# శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఉచిత క్యాన్సర్ శిబిరం .



వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు హైదరాబాద్ ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ కో ఆర్డినేటర్ సి ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వ్యాధి క్యాంపు నిర్వహించామని శ్రీ సత్య సాయి సేవ సంస్థ జిల్లా అధ్యక్షులు నరహరి పుల్లయ్య జర్నలిస్ట్ సంస్థ కన్వీనర్ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పేషెంట్ కు దాదాపు 7000 రూపాయలు టెస్టులు ఉచితంగా నిర్వహిస్తు న్నామని వారు పేర్కొన్నారు . డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు దాదాపు 150 మంది వరకు పేషెంట్లు వచ్చారని వారు తెలిపారు పేషెంట్లకు క్యాన్సర్ అని నిర్ధారణ తెలిస్తే అవసరం ఉంటే పేషెంట్ల ను ఉచితంగా హైదరాబాద్ ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ కు డాక్టర్ రెఫర్ చేస్తున్నామని వారు తెలిపారు . అక్కడ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని వారు పేర్కొన్నారు ప్రతి గురువారం శ్రీ సత్య సాయి సేవ సంస్థ మందిరంలో హోమియోపతి డాక్టర్ చే ప్రజలకు ఉచితంగా పరీక్షించి ఉచిత హోమియోపతి మందులు పంపిణీ చేస్తున్నామని వారు పేర్కొన్నారు విశ్వ జ్యోతి రాష్ట్ర కోఆర్డినేటర్ రామకృష్ణ శ్రీ సత్య సాయి మెడికల్ కోఆర్డినేటర్ భాస్కర్ రావు శ్రీ సత్య సాయి సేవాదళ్ పాండురంగయ్య కోఆర్డినేటర్ శ్రీరామ్ రెడ్డి శ్రీ సత్య సాయి సేవ దళ్ భక్తులు పేషెంట్లకు సహకరిస్తున్నారు ఈ మేరకు పేషెంట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థకు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ వాణి హై స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

**ఉపాధ్యాయ పాత్ర పోషించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేసిన విద్యార్థులు.**




ఆత్మకూర్ ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం)వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పదవ తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయ వృత్తిలో పాత్రలను పోషించారు.గురువారం నాడు పదవ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేశారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ వంతు పాత్రను పోషించారు.జిల్లా కలెక్టర్ గా పూజిత,జిల్లా విద్యాధికారిగా రవీందర్ , మండల విద్యాధికారిగా శ్రీకాంత్ , ప్రిన్సిపాల్ గా సాత్విక్ మరియు శ్రీ నిత్య, వైస్ ప్రిన్సిపల్ గా టి.శృతి, కరస్పాండెంట్ గా రామ్ స్వరూప్ గౌడ్,ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థిని,విద్యార్థులు వ్యవహరించి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి,వారి అనుభవాలను పంచుకున్నారు. వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సహకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మరియు లతా మేడమ్ మరియు ఉపాధ్యాయులు, నేడు ఒకరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థులు మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకు వెళ్లటంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు పాత్రను పోషించుటకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడం,వారిని క్రమశిక్షణ గల వ్యక్తులుగా మార్చడంలో ఉపాధ్యాయుని పాత్ర ముఖ్యమైనది అని వారు తెలియచేశారు.

# అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించాలి

**తోట జీవన్న జిల్లా కార్యదర్శి సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్,**



వీరఘట్టం ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం) అసెంబ్లీ సమావేశాల సందర్భంగా దళిత గిరిజనుల సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించి వారి అభివృద్ధికి సహకరించాలని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ తోట జీవన్న కోరారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పగడబందిగా అమలు చేయాలని,సంక్షేమ పథకాలకు నిధులను వెంటనే కేటాయించి. పునరుద్ధరించాలి, జనాభా నిష్పత్తి ప్రకారం హక్కులు నిధులు కేటాయించాలి, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లను కల్పించి, ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ లో రిజర్వేషన్లను అమలు చేయాలి, ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు బ్యాక్ అండ్ సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలి, బెస్ట్ అవైలబుల్ స్కీంను వెంటనే పునరుద్ధరించాలి, ఎస్సీ నిరుద్యోగులకు సబ్సిడీ లోన్లు వెంటనే ఇవ్వాలి ఇలా అనేక దళిత సమస్యలతో నేడుదళిత సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జిల్లాలో ఉన్న దళితుల సమస్యలు పరిష్కారం చేయాలని దళిత, గిరిజన లకు సంక్షేమ పథకాలను పునరుద్ధరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు,ఎన్నికల ముందు ఈ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మేం అధికారంలోకి రాగానే ఎస్సీలు అభ్యున్నతి కోసం కృషి చేస్తామని చెప్పి దళితులను అన్ని విధాల ఆదుకునే అటువంటి దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించి దళిత సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని చెప్పి. మరియు ప్రభుత్వానికి సంబంధించి ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్లను కులాల వారీగా ఏబిసిడిలు విడగొట్టి విభజించి ఆయా కార్పొరేషన్లకు సంబంధించి నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యమే చేయడం కాకుండా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళీశీచే దౌర్భాగ్య స్థితి నెలకొన్న నేపథ్యంలో, సంవత్సరాలు తరబడి గత పది సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చే లోన్లు పాలకులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడంతో ఈ కూటమి ప్రభుత్వం 18 నెలలు కావస్తున్నా ఆన్లైన్లో దళిత యువకులతో లోన్లను అప్లై చేయించుకొని వారికి ఇంటర్వ్యూలు జరప కుండా అన్యాయం చేస్తున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు, అలాగే ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వ్యక్తులకు ఇవ్వాల్సిన బ్యాకన్ సబ్సిడీ కూడా 18 నెలలు కావస్తున్న నిరుద్యోగ దళిత పారిశ్రామికవేత్తలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో ఈ ప్రభుత్వాన్ని నిద్ర లేపడానికి దళిత సంక్షేమ పథకాలను దళిత అభివృద్ధికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నేడు ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగిశీదని అన్నారు ,చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే దళిత, గిరిజనల అభ్యున్నతికి సంబంధించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి లేకపోతే దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరారు, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలని కూడా పార్టీ గా డిమాండ్ చేస్తున్నది. ప్రైవేటు రంగం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, అలాగే దళితులకు ల్యాండ్, సాండ్ ,మైనింగ్, పరిశ్రమలలో కూడా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లీ ఇస్తే సహించేది లేదు సంక్షేమ పథకాలకు నిధులను వెంటనే కేటాయించి పునరుద్ధరించాలి, జనాభా నిష్పత్తి ప్రకారం హక్కులు నిధులు కేటాయించాలి, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లను కల్పించి, ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ లో రిజర్వేషన్లను అమలు చేయాలి, ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు బ్యాక్ అండ్ సబ్సిడీలు వెంటనఎస్సీ ఎస్టీ ల మౌలిక వసతుల అభివృద్ధి కోసం వారి కాలనీల లో రోడ్లు కాలువలు కోసం కేటాయించిన నిధులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా గత పాలకులు పక్కదారి పట్టిస్తే దాని ఫలితంగా రాష్ట్రం వ్యాప్తంగా అనేక దళిత కాలనీలో మురికి కోపంలో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు,అదే దారిలో కూటమి ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తూ దళితుల కాలనీల అభివృద్ధి గాని దళితులు అభివృద్ధి గాని కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ హించడం దారుణం అన్నారు, కావున దళిత, గిరిజన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించి దళితుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బిడ్డక రమణ మూర్తి, గరుగుబిల్లి సూరయ్య, బొత్స మోహన్ రావు,పత్తిక మోహన్ రావు పాడి చిరంజీవి, గిరిజనులు,దళితులుపెద్దలు పాల్గొన్నారు,

## రంజాన్ కానుకలను అర్హులైన ముస్లింల అందరికీ అందేలా చర్యలు తీసుకోండి.



మల్కాజ్గిరి ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం)రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం అందజేసే రంజాన్ కానుకలను గౌతమ్ నగర్ డివిజన్లో ఉన్న ముస్లిం సోదరులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన అబుబకర్ మసీద్ మరియు మిర్జాలగూడలో గల కుతుబ్ షాహి మజీద్ ముస్లిం పెద్దలు గురువారం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డికి కలిసి విన్నపించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు కానుకలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ వెంకట్ తదితరులున్నారు

## న్యాయవాదులపై దాడులు అరికట్టాలి. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి.

**మహబూబ్‌నగర్ జిల్లా జూనియర్ అడ్వకేట్స్ అధ్యక్షులు నసనల్లి రాజు సాగర్**




వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం)న్యాయవాదులపై దాడి అరికట్టిఅడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పకడ్బందీగా అమలు. చేయాలని 3వ రోజు రిలే నిరాహార దీక్ష వనపర్తి జిల్లా కేంద్రంలోగురువారంతెలంగాణ రాష్ట్రంలో తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం 3వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్ నాయకత్వం వహించారు. సీనియర్ న్యాయవాదులు జి. మోహన్ గౌడ్, బి. చంద్రశేఖర్ రావు, బి. వెంకటేశ్వర్ రెడ్డి, కె. శశిభూషణ్ పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా యునైటెడ్ మహబూబ్‌నగర్ జిల్లా జూనియర్ అడ్వకేట్స్ అధ్యక్షులు నసనల్లి రాజు సాగర్ మాట్లాడుతూ న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపులు మరియు వృత్తి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. న్యాయవాదులకు ప్రత్యేక చట్టపరమైన రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రిలే నిరాహార దీక్షలో ఈరోజు పాల్గొన్న వారు:ఎమ్‌డీ ఫజల్ బేగ్, ఖలీమ్, బి. అంజనేయులు, అరవింద్ యాదగిరి, తారు సాగర్, రామ్ నాయక్.అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేసే వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు.విడుదల చేసిన వారు:వనపర్తి న్యాయవాదులు యునైటెడ్ మహబూబ్‌నగర్ జిల్లా జూనియర్ అడ్వకేట్స్సంప్రదించవలసిన వారు:శ్రీ నసనల్లి రాజు సాగర్ అధ్యక్షులు, యునైటెడ్ మహబూబ్‌నగర్

## పరీక్ష కేంద్రాల్లో మాల్? ప్రాక్టీస్?కు తావులేకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్? ఇలా త్రిపాఠి



బోధన్ ఫిబ్రవరి 27 వార్త నిర్భయం :పట్టణంలోని తొమ్మిది కేంద్రాల్లో..

పట్టణంలోని తొమ్మిది కేంద్రాల్లో ఇంటర్? సెకండియర్? పరీక్షలు గురువారం ప్రారంభం కాగా.. కలెక్టర్? ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆమె అధికారులతో మాట్లాడారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్? సెంటర్లను మూసి ఉంచేలా పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు.

**సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..**

పరీక్షలు జరుగుతున్న సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. పట్టణంలోని తొమ్మిది సెంటర్లలో 3,007 విద్యార్థులకు గాను గురువారం 2,920మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. కలెక్టర్? వెంట సబ్? కలెక్టర్? వికాస్? మహతో

## గ్రామ స్వచ్ఛత అభివృద్ధే లక్ష్యం ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి



దేవరకద్ర ఫిబ్రవరి 26 వార్త నిర్భయం : - గ్రామం స్వచ్ఛత తో పాటు అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి బంగారం అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని ముచింతల గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి (బంగారం)గ్రామంలోని డ్రైనేజీ పనులను క్లీన్ చేయించారు. గ్రామంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తమ లక్ష్యం అని అన్నారు. గ్రామంలో పురవీధుల గుండా డ్రైనేజీలను క్లీన్ చేపడుతూనే గ్రామంలో పురవీధుల గుండా డ్రైనేజీలను శుభ్రపరిచి డ్రైనేజీల గుండా దోమల నివారణకు మందును ఫాగ్ చేస్తామన్నారు. గ్రామంలో సిసి రోడ్లు అంతర్గత డ్రైనేజీలు వీధిలైట్లు తాగు నీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేసవికాలంలో తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగల్ డైరెక్టర్స్, గ్రామస్తులు, వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

సూర్యాపేట బ్యూరో ఫిబ్రవరి 26 వార్త నిర్భయం

సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, 40వ వార్డ్ కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షిరిడీ సాయినాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయం కమిటీ అధ్యక్షులు కర్నాటి రవికుమార్, సెక్రటరీ మన్నెం



సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, తల్లాడ వెంకటేశ్వర్లు, వెంపటి ప్రభాకర్, మిరియాల సుధాకర్, గుండా సతీష్, బెలిదే శ్రీనివాస్, బొమ్మిడి శ్రీనివాస్, బొల్లెద్దు దశరథ, జగదీష్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అడ్డ గోడలను కూల్చేసి పుత్రశోకంతో బిడ్డ ఉన్న తండ్రి

**కుల్లం పిచ్చితో పసిప్రాణాన్ని బలి**

**రెడ్ల అహంకారంతో దేవాలయ పసిపిల్లల కులం పిచ్చి తో పసిపిల్ల ప్రాణం బలి**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26( వార్త నిర్భయం )

ఈ చిత్రం కేవలం ఒక నాయకుడు , ఒక తండ్రి మధ్య జరిగిన ఆలింగనం కాదు.ఇది కరుడుగట్టిన కుల వివక్షపై మానవత్వం సాధించిన విజయం.?కుల పిచ్చితో కళ్ళు మూసుకుపోయిన వారు రెండు నెలల పసిగుడ్డును కూడా వదలకుండా ప్రాణాలు తీయడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయం. అటువంటి క్లిష్ట సమయంలో, ఆ బాధితుడిని అక్కున చేర్చుకున్న ఈ దృశ్యం నిశ్శబ్దంగా ఒక బలమైన సందేశాన్ని ఇస్తోంది.మానవత్వానికి మతం లేదు. మమకా రానికి కులం లేదుకులం పేరుతో కొందరు చిచ్చు పెడుతుంటే.ఆ కులాలకు అతీతంగా గుండెలకు హత్తుకునే గుణం కొందరికే ఉంటుంది ఆ కొందరిలో మా రామన్న ముందు వరుసలో ఉంటాడు.కుల పిచ్చుతో పసి ప్రాణాన్ని బలి



తీసుకునేంత రెడ్డి కాంగ్రెస్ నాయకుల క్రూరత్వం ఒకవైపు.. బాధితుడి కన్నీటిని తుడుస్తూ నేనున్నానని భరోసా ఇచ్చే రామన్న అభ్యుదయ భావం మరోవైపు.ఎక్కడుంది అహంకారం ?కేటీఆర్ అంటే కేవలం అధికారం, హోదా అనుకునే వారికి ఈ చిత్రం ఒక చెంపదెబ్బ.?తన స్థాయిని మర్చిపోయి.కులం అనే అడ్డుగోడలను కూల్చేసి.పుత్ర శోకంతో ఉన్న ఆ తండ్రి ఆవేదనను తన గుండెలకు హత్తుకున్న ఆ క్షణం.ఆయనలోని నిజమైన అభ్యుదయ భావాలున్న నాయకుడిని పరిచయం చేసింది.?ఒక రజక సోదరుడి పసిపాప ప్రాణం పోతే, అది



తన ఇంట్లో జరిగిన నష్టంగా భావించి ఓదార్చిన తీరు.మెచ్చుకోక తప్పదు.అహంకారం అనే రండలకు ఇకనైనా సమాధానం దొరికిందని భావిస్తున్న.రామన్న అంటే అహంకారం కాదు అపారమైన సంస్కారం.ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, మనుషుల మధ్య దూరాన్ని తగ్గించేవాడే నిజమైన ప్రజా నాయకుడు. కుల పిచ్చితో విర్రవీగే వారికంటే, కన్నీరు తుడిచే కరుణ ఉన్న రామన్న లాంటి అభ్యుద యవాదులే మన సమాజానికి అవసరం.

# గర్భిణీలకు బాలింతలకు పుట్టింటి సారె'

**వనపర్తి 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం.**

వనపర్తి, ప్రతినిధి ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం) ఆడపడుచులకు పుట్టింటి గౌరవం అందించడం మన సంప్రదాయమని, అది వారి ముఖాల్లో ఆనందాన్ని నింపుతుందని వనపర్తి 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం అన్నారు. గురువారం వనపర్తి పట్టణం 13వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు 'పుట్టింటి సారె' పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పరశురాం మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగాగర్భిణీలకు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలి .క్యాల్షియం, ఐరన్ వంటి అత్యవసర మందులను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు.?తల్లి, బిడ్డల ఆరోగ్య విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.?వార్డుకు చెందిన పదిమంది ఆడపడుచులకు కౌన్సిలర్ పరశురాం స్వయంగా పుట్టింటి సారెను అందజేసి వారిని ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ కలయికతో అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.?ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్



చైర్మన్ పుట్టపాకుల మహేష్ సతీమణి సరిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం సతీమణి, ప్రవీణ్, సాగర్, విక్కి, బన్నీలతో పాటు అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్లు, ఆయమ్మలు మరియు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి ధ్యేయం రాజకీయాలు వద్దు.

**కౌన్సిలర్లకు ప్రతి వార్డుపై పట్టు ఉండాలి.**

**శానిటేషన్, డ్రైనేజీ, తాగు నీరు, స్ట్రీట్ లైట్స్ పై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి.**

**మంత్రి వాకిటి శ్రీహరి.**

ఆత్మకూర్ ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం)ఆత్మకూరు మున్సిపాలిటీ లో గురువారం అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల, పాడి పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వారు మాట్లాడుతూ ఆత్మకూరు అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని శానిటేషన్, డ్రైనేజీ, తాగు నీరు, స్ట్రీట్ లైట్స్ పై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి రాజకీయాలు ఎన్నికల వరకే, పట్టణ అభివృద్ధికి రాజకీయాలు వద్దు. అన్ని వార్డులు నాకు సమానం. రాజకీయాలకతీ తంగా అభివృద్ధి చేసుకోవాలి మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం తో పని చేయాలి వర్క్ ను విభజించి పని చేసుకోవాలి ఆత్మకూరు అభివృద్ధి చెందుతుందని ప్రజలకు తెలిసేలా



స్పష్టంగా కనపడాలి వార్డు సభ్యులకు, వార్డు ఆఫీసర్లకు ఆయా వార్డుల మీద పట్టు ఉండాలి కార్యకర్తలు తప్పు చేస్తే నేను సహించను.అధికారులు బాధ్యతాయితంగా పని చేయాలి అధికారులు, కౌన్సిలర్లు ఆత్మకూరు ప్రజల కోసం పని చేయాలి పని చేసే అవకాశం భగవంతుడు ఇచ్చిన అదృష్టం ప్రతీ వారం కమీషనర్ ని డెవలప్మెంట్స్ అప్డేట్స్ అడుగుతా అభివృద్ధి కి ఎన్ని నిధులయినా నేను తీసుకువస్తా జూరాల పై వంతెన నిర్మాణం పూర్తైతే రవాణా సౌకర్యం పెరుగుతుంది తద్వారా రెవిన్యూ జనరేట్ అవుతుంది సంక్షేమ పథకాల అమలులో ముఖాలు చూసి బొట్లు పెట్టకండి.ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ఆత్మకూరు చైర్ పర్సన్ నాగమణి, జఉఎవ చైర్ పర్సన్ శ్రీనివాసులు, వనపర్తి అడిషనల్ కలెక్టర్ యాదయ్య ,ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ శశిధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్‌కు బడ్జెట్ సవాల్..

**ఆ రెండు పథకాలే సమస్య!**

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (వార్త నిర్భయం)

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు దాటుతున్న తరుణంలో, పాలన ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలబడింది. ఇన్నాళ్లూ నెట్టుకొచ్చిన హనీమూన్ పీరియడ్ ముగిసి, ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలపై జవాబు చెప్పాల్సిన అసలు సమయం వచ్చింది. ముఖ్యంగా సంక్షేమ పథకాల చుట్టూ తిరిగే రాజకీయాల్లో ఈ వచ్చే బడ్జెట్ రేవంత్ సర్కార్‌కు ఒక అగ్నిపరీక్ష లాంటిది.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన ఆరు గ్యారెంటీల్లో కొన్ని ఇప్పటికే అమలవుతున్నా , భారీ ఆర్థిక భారంతో కూడిన అసలు పథకాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లను 4,000 రూపాయలకు పెంచడం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2,500 రూపాయల నగదు బదిలీ వంటివి కోట్లాది మంది లబ్ధిదారుల జీవితాలతో ముడిపడి ఉన్నాయి. ఈ రెండు పథకాలను వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రారంభించకపోతే, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యతిరేకతను ఆపడం రేవంత్ రెడ్డికి సాధ్యం కాకపోవచ్చు.

**విపక్షాల అస్త్రం -- ప్రజల నిరీక్షణ**

ప్రతిపక్ష బిఆర్ఎస్ ఇప్పటికే ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా మార్చుకుంది. సగం పదవీకాలం ముగిసినా హామీలు ఎక్కడ అంటూ కేటీఆర్ వంటి నేతలు నేరుగా ముఖ్యమంత్రికే లేఖలు రాస్తున్నారు. మరోవైపు, ప్రజల్లో కూడా నిరీక్షణ హద్దులు దాటుతోంది. ప్రభుత్వం కేవలం బడ్జెట్ కేటాయింపులతో సరిపెడుతుందా లేదా నిజంగానే నగదును లబ్ధిదారుల ఖాతాల్లోకి మళ్లిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ బడ్జెట్‌లో వీటికి స్పష్టమైన కేటాయింపులు లేకపోతే, అది ప్రత్యర్థులకు రాజకీయంగా పెద్ద వరంలా మారుతుంది. రాష్ట్ర ఖజానాపై ఉన్న అప్పుల భారం, కేంద్రం నుంచి అందాల్సిన నిధుల్లో కోతలు రేవంత్ రెడ్డికి ఊపిరి సలపనీయడం లేదు. కానీ, రాజకీయంగా నిలబడాలంటే మాత్రం ఈ సంక్షేమ పథకాలు అమలు చేయక తప్పని పరిస్థితి.

**అగ్నిపరీక్షగా మార్చి బడ్జెట్ సెషన్**

మూసీ పునరుద్ధరణ, ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టుల కంటే, పేదల చేతికి వచ్చే పింఛను, మహిళలకు వచ్చే నగదు సహాయమే ఎన్నికల్లో ఓట్లు కురిపిస్తాయని రేవంత్ రెడ్డి గుర్తించాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రాధాన్యతలను మార్చుకోకపోతే, అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సంక్షేమం నలిగిపోయే ప్రమాదం ఉంది. మార్చి 16 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో రేవంత్ సర్కార్ ఇచ్చే స్పష్టత



తెలంగాణ రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేవలం వాగ్దానాలతో కాలం గడిపే దశ దాటిపోయింది. పింఛన్ల పెంపునకు అవసరమైన అదనపు నిధులు, మహాలక్ష్మి పథకానికి అయ్యే వేల కోట్ల రూపాయలను ఎలా సమీకరిస్తారనే దానిపైనే ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వసనీయత ఆధారపడి ఉంటుంది. ఈ పరీక్షలో నెగ్గితే రేవంత్ తిరుగులేని నేతగా ఎదుగుతారు, లేదంటే ప్రజా వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి



దేవరకద్ర ఫిబ్రవరి 26 వార్త నిర్భయం : – దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో బలుసుపల్లి గ్రామంలో వెంకటేష్ కుమారుడు వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ 10 వార్డ్ కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి గురువారం హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరితోపాటు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్


**దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



దేవరకద్ర ఫిబ్రవరి 26 వార్త నిర్భయం : – ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ అని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించకుండా తన సొంత అభిప్రాయంతో మూఢనమ్మకాలను నమ్మి స్వలాభం ఆకాంక్షించి సంఖ్యలు మాత్రమే పెంచి తెలంగాణపై భారాన్ని మోపారని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ విమర్శించారు. ఇప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఆ తప్పుల ఫలితాన్ని సరిదిద్దుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతోందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అప్పులు చేసి తెలంగాణను నట్టేట ముంచింది బిఆర్ఎస్ ఇప్పుడు ఆ మునిగిన రాష్ట్రాన్ని అప్పుల నుంచి బయటకు తీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

## నిన్న ప్రచురించిన వార్త నిర్భయం కథనానికి స్పందించిన పోచారం గ్రామ వి డి సి అధ్యక్షులు మరియు క్యాషియర్





ఎడపల్లి మండలం ఫిబ్రవరి 26 వార్త నిర్భయం : బుధవారం మన వార్త నిర్భయం పత్రికల్లో ప్రచురమైన వార్తకు స్పందించి కల్లుడిపో యజమానితో మాట్లాడి చెరువు నుండి వచ్చే ప్రధాన కాలువలో ఉన్నటువంటి కళ్ళు సీసాలు మరియు గాజు పెంకులను శుభ్రం చేయడం జరిగింది ఎందుకు కులం యజమాని గ్రామ పెద్దలు అయినటువంటి వీడీసీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు కళ్ళు డిపో యజమాని అయినటువంటి మల్లికార్జున గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన పొలం యజమాని కట్టశాస్మి

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



దేవరకద్ర ఫిబ్రవరి 26 వార్త నిర్భయం : -

దేవరకద్ర మండల పరిధిలోని చిన్నరాజమురు గ్రామంలో కావాలి పెద్ద హన్మంతు కుమారుడి వివాహానికి గురువారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనుని ఆంజనేయులు భార్యను పరామర్శించారు.గ్రామంలో ఇటీవలే గృహప్రవేశం జరిగిన జానకిరాములు గృహమును సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులున్నారు.

**సర్పంచ్ అంటే గ్రామానికి పెద్ద కుమారుడు**

**గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర చాలా ముఖ్యం**

**దేవరకద్ర ఎస్ఐ బి నాగన్న**




దేవరకద్ర ఫిబ్రవరి 26 వార్త నిర్భయం : – గ్రామాలలో గ్రామానికి సర్పంచ్ ఒక పెద్ద కుమారుడుగా నడుచుకోవాలని దేవరకద్ర ఎస్సై బి నాగన్న అన్నారు. గురువారం దేవరకద్ర ఎస్సై బి నాగన్న గ్రామాలలోని సర్పంచులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధి గ్రామల నుంచే ప్రారంభమవుతుందని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచుల పాత్ర చాలా ముఖ్యమని ఎస్సై పేర్కొన్నారు. కుల, మత, పార్టీ భావాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులకు సూచించారు. మన భారతదేశంలో పార్టీలకు అతీతంగా ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలు సర్పంచులను ఎన్నుకునే పదవులు రాష్ట్రపతి, సర్పంచ్ పదవులే అన్నారు.గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సర్పంచులను కోరారు. గ్రామాలలో పిల్లలు, యువత చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నాయని, వాటి గురించి గ్రామాలలో ప్రజలకు తెలుపాలన్నరు.అదేవిధంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ బాలికల విద్య, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. త్వరలో ప్రతి గ్రామానికి పోలీసు అధికారులు ప్రత్యక్షంగా చేరుకునే ప్రత్యేక కార్యక్రమం చేపడతామని తెలిపారు. గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాలను కఠినంగా అరికట్టాలని, ఎట్టి పరిస్థితుల్లో బాల్య వివాలను సమర్పించరాదని ఎస్సై స్పష్టం చేశారు.